క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే సంక్షేమం



మదనాపురం: మండలంలోని ద్వారకానగర్, కొన్నూర్, కొన్నూరు పెద్దతండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ మట్లాడుతూ కార్యకర్తలు సమష్టిగా ఉండి త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సర్పంచులు, ఎంపీటీసీలు గెలుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ జన్ను వెంకటనారాయణ, పారిశ్రామికవేత్త శరత్‌రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వేమన, రవీందర్‌రెడ్డి, జగదీష్, శ్రావణ్, మహాదేవగౌడ్, శ్రీధర్‌రెడ్డి, అంజాద్‌అలీ, హనుమాన్‌రావు, వడ్డె రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

కొత్తకోట రూరల్: మండలంలోని మిరాసిపల్లి శివారులో కొందరు కోడి పందెం ఆడుతున్నారని సమాచారం మేరకు శనివారం ఎస్‌ఐ ఆనంద్ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో జాజుల బాల్‌రాం, శివ, కడియాల శివను అదుపులోకి తీసుకోవడంతో పాటు 4 ద్విచక్ర వాహనాలు, 3 సెల్‌ఫోన్లు, 4 పందెం కోళ్లు, రూ.11,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వొద్దని, తెలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని గుమ్మడం, పాతపల్లి గ్రామంలో శనివారం ఎంపీడీఓ రవీంద్ర ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ఇంద్రమ్మ, మాజీ సర్పంచ్ రవీందర్‌నాయుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకట్రాంరెడ్డి, మల్లయ్య, కురుమన్న, సుధాకర్ పాల్గొన్నారు.

'బడిబాట' నెరవేర్చాలి



పాన్‌గల్: మండలంలోని దావాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సాయంత్రం 5 గంటల వరకు ఉపాధ్యాయులు కొనసాగించడం హర్షనీయమని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. బడిబాటలో భాగంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సమయంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారన్నారు. మండలంలోని మిగితా పాఠశాల ఉపాధ్యాయులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈఓ సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆనంద్, పాఠశాల హెచ్‌ఎం కురుమూర్తినాయక్, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థికి ఆర్థికసాయం



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని కొత్త సూగూరు గ్రామానికి చెందిన జూదం మానస బీఎస్సీ నర్సింగ్ కోర్సులో సీటు సాధించింది. కానీ కోర్సు ఫీజు కట్టడానికి తన వద్ద డబ్బులు లేవని, సాయం చేయాలని విద్యార్థిని తల్లి సునీత గ్రామానికి వచ్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని కోరింది. ఆయన స్పందించి లండన్‌లో ఉన్న తన కుమార్తె సింగిరెడ్డి ప్రత్యూషకు విషయం చెప్పారు. వెంటనే స్పందించిన ఆమె మొదటి సంవత్సరం ఫీజు రూ.40 వేలు పంపించారు. ఆ డబ్బులను శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గట్టుయాదవ్ సునీతకు రూ.40 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, పెద్దింటి వెంకటేష్, నందిమళ్ల అశోక్, ఎద్దుల సాయికుమార్, భాస్కర్, రాజేష్‌గౌడ్, నాగరాజు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మదనాపురం: మండల కేంద్రానికి చెందిన బోయ సిద్ధన్న అనారోగ్యంలో శనివారం మృతి చెందాడు. మాజీ శాసనసభ్యుడు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచనతో బీఆర్ఎస్ నాయకులు మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.



జిల్లాకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో..



వనపర్తి డిగ్రీ కళాశాలలో..



రాయిణిపేటలో..



పాన్‌గల్ బాలికల ఉన్నత పాఠశాలలో..

యోగాతో ఒత్తిడి దూరం

సాక్షి, నెట్‌వర్క్: ప్రతినిత్యం యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని యోగా మాస్టర్లు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్టేడియాల్లో ప్రజలు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాస్టర్లు పలు రకాల ఆసనాలు వేయించడంతో పాటు ప్రాణాయామము, ధ్యానం చేయించారు.

❖ జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో సాయుధ దళ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది యోగాసనాలు వేశారు. మొదటగా యోగా శిక్షకుడు, కానిస్టేబుల్ రాజశేఖర్ సహచరులతో సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, ఆసనాలు చేయించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, డీసీఆర్‌బీ ఎస్‌ఐ తిరుపతిరెడ్డి, రిజర్వ్ ఎస్‌ఐలు వినోద్, మగ్దంభారీ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో యోగాసనాలు వేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది

❖ వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఆరోగ్యభారతి అధ్యక్షుడు, పాలమూరు పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులకు యోగా చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, ఉమ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ధామ్‌సింగ్, యాదగిరిగౌడ్, రామకృష్ణమూర్తి, మల్లికార్జున్, రాఘవేంద్ర, సునీతభాయ్, సీనియర్ అసిస్టెంట్ పూలవర్ధన్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

❖ కొత్తకోట మండలంలోని రాయిణిపేటలో ఏపీఓ రాములు, పంచాయతీ కార్యదర్శి శ్వేత రైతులతో యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, పాండురంగయ్య, అశోక్‌రెడ్డి, శ్రీను, దేశి శివుడు, రవి తదితరులు ఉన్నారు.

❖ మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ విలియంమార్క్, నాయకులు శ్రీను, కురమయ్య, నవీన్, దేశి సాయిలు, అన్వర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

❖ పాన్‌గల్ మండలంలోని చింతకుంటలో డీఆర్‌డీఓ, మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి ఉపాధి కూలీలతో కలిసి యోగాసనాలు వేశారు. పాన్‌గల్ పీఏసీఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోవింద్‌రావు, ఏపీఓ కుర్మయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

❖ కొత్తకోట పట్టణంలోని శివ గార్డెన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు 300 మంది యోగాసనాలు వేశారు. ముఖ్య అతిథులుగా యోగా గురూజీ మధుసూదన్ పాల్గొని యోగా విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదయ్య, గుంద్రాతి వామన్‌గౌడ్, బీసం చెన్నకేశవరెడ్డి, సంధ్య రవీందర్‌రెడ్డి, కొమ్ము భరత్‌భూషణ్, మురళీధర్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, నిర్వాహకులు రామకృష్ణారెడ్డి, శేఖర్‌గౌడ్, దేవన్న, ఆంజనేయులు, భీమ కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, హిమబిందు, కొండన్న, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

❖ వనపర్తి మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిమనగుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో, శ్రీరంగాపురం మండలంలోని తాటిపాముల యూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణేష్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవి, గిరిరాజచారి పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురం ఉన్నత పాఠశాల వద్ద..

❖ ఆత్మకూర్‌లోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలసి యోగా ఆసనాలు వేసి, యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు నారాయణగౌడ్, తిప్పారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీకే రాములు, ప్రధానకార్యదర్శి ముక్తేశ్వర్, ఉపాధ్యక్షుడు దివాన్జీ అశోక్‌కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

❖ఆత్మకూర్‌లోని శ్రీవాణి హైస్కూల్‌లో విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ టీజే విశ్వేశ్వర్, ఉపాధ్యాయులు లత, గంగాధర్, అభిలాష, డాక్టర్ తిర్మలేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

❖ జిల్లా కేంద్రంలోని లలిత కళాతోరణంలో జిల్లా కన్వీనర్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో గురువు ఓంకార్ యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ యోగాసన శిక్షకురాలు సుగుణ, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో, సరస్వత శిశుమందిర్ పాఠశాలలో యోగా డే నిర్వహించారు.



మదనాపురంలో..



కొత్తకోటలో యోగాసనాలు వేయిస్తున్న యోగా గురువు మధుసూదన్



మామిడమాడ ఉన్నత పాఠశాలలో..



ఖిల్లాఘనపురంలో..



అమరచింతలో..



ఆత్మకూర్‌లో న్యాయవాదులు



చిమనగుంటపల్లి పాఠశాలలో..



తాటిపాముల పాఠశాలలో..



చింతకుంటలో యోగాసనాలు వేస్తున్న డీఆర్డీఓ ఉమాదేవి

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



మదనాపురంలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కొత్తకోటలో..

కొత్తకోట రూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు కె.శ్రీనివాస్‌జీ, వెంకటన్నగౌడ్, సరేందర్‌చారి, రమేష్, ప్రతాప్, బాలస్వామి, భాస్కర్, కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆవుల బాలు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ దేశి వెంకటేష్‌యాదవ్, డీసీ అశోక్, మద్దెల శ్రీనివాసులు,బోయవెంకటన్న,నరసింహ,కావలి కిట్టు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్: ప్రొఫెసర్ జయశంకర్, గూడ అంజయ్య వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బూరోజు గిరిరాజాచారి, చిలుక రవి, మండ్ల దేవన్ననాయుడు, బాలేమియా, కురుమయ్య, ఇటిక్యాల బండలయ్య, వెంకటస్వామి, బీచుపల్లి, పరమేశ్వర చారి, గంగాధర చారి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసమే 'రైతుభరోసా'

వనపర్తి రూరల్: త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణిక్యం విమర్శించారు. శనివారం మండలంలోని నాచహళ్లి, పెద్దగూడెంతండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ విస్మరించిన హామీల గురించి ప్రచారం చేశారు. పాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, చిట్యాల రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాణిక్యం

40 గ్రాముల గంజాయి స్వాధీనం

పాన్‌గల్: పోలీసులకు అందిన సమాచారం మేరకు గంజాయి తాగుతున్న ఐదుగురు యువకులు పట్టుబడిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున మండల కేంద్రం శివారులో గోప్లాపూర్ స్టేజీ సమీపంలో మామిడి చెట్ల వద్ద గంజాయి తాగుతున్నారనే సమాచారం మేరకు తన సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి దాడి చేశామన్నారు. వారి నుంచి 40 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. పట్టుబడిన ఐదుగురిలో రేమద్దుల గ్రామానికి చెందిన వంశీ, నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని రేపల్లికి చెందిన శివ, గుండ్యానాయక్‌తండాకు చెందిన కత్రావత్ తిరుపతి, కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లికి చెందిన శివరామకృష్ణ, వనపర్తి పట్టణంలోని రెండో వార్డుకు చెందిన భానుప్రకాష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.




నందిమళ్ల యాదయ్యకు ఘన సన్మానం



వనపర్తిటౌన్: ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నందిమళ్ల యాదయ్యను శనివారం డీసీసీ కార్యాలయంలో సీనియర్ నాయకుడు రాగి వేణు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాగి వేణు మాట్లాడుతూ... చిన్న స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజకీయాల్లో రాణిస్తున్న నందిమళ్ల యాదయ్య నేటి యూత్ నాయకులకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు సయ్యద్‌అక్బర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్‌సాగర్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు సమద్, నాయకులు నారాయణ, చంద్రశేఖర్ యాదవ్, అనీస్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన తప్పనిసరి



వనపర్తిటౌన్: జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికై న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబును శనివారం జిల్లా కేంద్రంలోని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన విశ్వంబాబు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ జీటీ శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి గోర్ల శైలన్‌కుమార్, కేశపోగు శ్యామ్, జిల్లా సెక్రెటరీ విగ్నేశ్వరచారి, ప్రచార కార్యదర్శి గంధం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలి

వనపర్తి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధంతో) 4వ జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న హిందుత్వ, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బొబ్బిలి నిక్సన్, రమేష్, రాము, గడ్డం కురుమయ్య, యాదగిరి, భగవంతు, ప్రభాకర్, శిరీష, ప్రేమ్‌కుమార్, బాలు, లాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

మహిళా సంఘాల బలోపేతానికి కృషి



నూతన కమిటీ సభ్యులతో జిల్లా అధికారులు

పాన్‌గల్: మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో డీఆర్‌డీఏ జిల్లా అధికారుల సమక్షంలో శనివారం మండల మహిళ సమాఖ్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐకేపీ ఏపీఎం వెంకటేష్‌యాదవ్ తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పాన్‌గల్‌కు చెందిన ఆదర్శ సంఘం నుంచి మంగదొడ్డి సురేఖ, కార్యదర్శిగా రాయినిపల్లి గ్రామానికి చెందిన కొంకల జయమ్మ, కోశాధికారిగా దావాజిపల్లికి చెందిన పెద్దముక్కల మల్లీశ్వరి, ఉపాధ్యక్షురాలిగా బండపల్లికి చెందిన మమత, సహాయ కార్యదర్శిగా మల్లాయిపల్లికి చెందిన స్వప్న ను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అడిషనల్ డీఆర్‌డీఓ బాషా నాయక్, బ్యాంక్ లింకేజీ విభాగాన్ని పర్యవేక్షించే ఏపీఎం చైతన్య తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే స్వచ్ఛ పట్టణం



ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న మహిళలు

వనపర్తి టౌన్: పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని 17, 20, 7, 23, 25, 30, 32వ వార్డుల్లో 100 రోజుల కార్యచరణలో భాగంగా వీధి, పెంపుడు కుక్కలపై, పొడి, తడి వ్యర్థాలను వేరు చేయడం, ఏబీసీపై ప్రచారం, డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు. వీధుల్లోని డ్రెయినేజీల్లో మురుగు తీయించి శుభ్రం చేయించారు. అదేవిధంగా మున్సిపాలిటీలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, మెప్మా సిబ్బంది బాలరాజు, యువరాజు, సరస్వతి, ఆర్పీలు తదితరులు పాల్గొనారు.